

హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సహిత శ్రీ గణపతి దేవాలయం వారి నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. – మాదాపూర్, డిసెంబర్ 26

## ఎమ్మెల్యే గాంధీకి ఎంపీ శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీ హ్యాట్రిక్ సాధించిన సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ ఎమ్మెల్యేను అభినందించారు. ఈ మేరకు వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం ఎమ్మెల్యే గాంధీని కలిసిన ఎంపీ బీబీ పాటిల్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అతి పెద్ద నియోజకవర్గానికి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందటం హర్షణీయమని కొనియాడారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీకి చెందిన అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. – మియాపూర్, డిసెంబర్26

## వర్క్ షాపులతో గొప్ప అవకాశాలు

మాదాపూర్, డిసెంబర్ 26: అంతర్జాతీయ వర్క్ షాపులతో విద్యార్థుల కు, అధ్యాపకులకు జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో అవకాశాలను కల్పించేందుకు గొప్ప అవకాశమని 'కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ' వైస్ ఛాన్సలర్, డాక్టర్ జి.పార్థసారధి వర్మ అన్నారు. కొండాపూర్‌లోని కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఏఐ యుగంలో పరిశోధన, అవకాశాలపై మంగళవారం అంతర్జాతీయ వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత్‌లో కేఫ్ కొమోరిన్ ట్రస్ట్ భాగస్వామ్యంతో కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌లో ఐదు రోజుల పాటు ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ వర్చువల్‌గా వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు.

## 30న లోక్ అదాలత్

వెంగళరావునగర, డిసెంబర్ 26: ఎస్ఆర్ నగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసుల పరిష్కారానికి ఈ నెల 30 తేదీన జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ఇన్‌స్పెక్టర్ పి.వి. రామప్రసాద్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాంపల్లిలోని క్రిమినల్ కోర్టుల ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు కానుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ గురించి ఇతర వివరాలకు ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌ల్లో సంప్రదించాలని రామప్రసాద్ రావు సూచించారు.

## శబరికి పయనమైన అయ్యప్పలు

ఎర్రగడ్డ, డిసెంబర్ 26: అయ్యప్పస్వాములతో గత రెండు రోజులుగా వివిధ ఆలయాలు సందడిగా మారాయి. ఇరుముడిలు కట్టుకుని వారంతా శబరిమలై యాత్రకు పయనమౌతున్నారు. మంగళవారం బోరబండ, మోతీనగర్, ఎర్రగడ్డ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వివిధ వాహనాలు, రైళ్లలో శబరిమలైకి బయల్దేరారు. శివప్రసాద్ గురుస్వామి నేతృత్వంలో బోరబండ ప్రాంతానికి చెందిన 44 మంది స్వాములు శబరికి పయనమైనవాళ్లలో ఉన్నారు.

## క్రాఫ్ట్స్ మేళాకు విశేష స్పందన

కొండాపూర్, డిసెంబర్ 26: 'ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళా'లో భాగంగా మంగళవారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. ప్రదర్శనల్లో రష్మీ సచిదానందా శిష్య బృందం భరతనాట్య నృత్యరీతులను ప్రదర్శించి సందర్శకులకు ప్రత్యేక ఆహ్లాదాన్ని పంచారు. క్రాఫ్ట్స్ మేళాకు నగరవాసుల నుంచి విశేష స్పందన లభిస్తుందని శిల్పారామం యాజమాన్యం తెలిపింది.

## గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

శేరిలింగంపల్లి, డిసెంబర్ 26: శేరిలింగంపల్లి మండల రెవెన్యూ పరిధిలోని గోపన్‌పల్లి సర్వే నంబర్ 34 ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాము తమ సిబ్బందితో అక్రమ నిర్మాణాలు ఐదు గదులు, రెండు ప్రహరీలను జేసీబీ సహాయంతో నేలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు పాల్పడితే చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని ఆర్ఐ రాము హెచ్చరించారు.



చందానగర్ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న డీసీ వంశీకృష్ణ



శేరిలింగంపల్లిలో అధికారులకు దిశానిర్దేశం చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ వాణీశ్రీ

# అన్ని పథకాలకు 'ఒకే దరఖాస్తు'

- 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ
- ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలి: చందానగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ

మియాపూర్/శేరిలింగంపల్లి, డిసెంబర్26: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 28 నుంచి వచ్చే నెల 6 వరకు సర్కిల్ వ్యాప్తంగా 'ప్రజా పాలన' కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చందానగర్ సర్కిల్ డీసీ వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ప్రభుత్వం ప్రకటించిన 'ఆరు గ్యారంటీ'ల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియను ప్రకటించిన షెడ్యూల్ వారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న 'ప్రజా పాలన'పై అధికారులతో డీసీ తన కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో 4 వార్డులకుగాను మొత్తం 64 కేంద్రాల్లో చేయూత, మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఇప్పటికే తేదీల వారీగా ఏ కాలనీ ఏ తేదీన ఎక్కడ దరఖాస్తు సమర్పించాలో క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల ద్వారా తెలియపరిచినట్లు డీసీ వంశీ తెలిపారు. అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు ఉంటుందని తగు పత్రాలతో సంబంధిత కేంద్రంలో అందించాలని ఆయన ప్రజలకు సూచించారు. వార్డుల వారీగా అధికారులు ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియపై తగు పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని డీసీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనకు సంసిద్ధం కావాలి

జూబ్లీహిల్స్, డిసెంబర్26: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ప్రజా పాలన'కు అధికారులు సంసిద్ధం కావాలని డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ పేర్కొన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు యూసుఫ్‌గూడ సవేరా ఫంక్షన్ హాల్‌లో జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ నోడల్ అధికారి శైలజ అధ్యక్షతన 'ప్రజా పాలన' బృందాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయా బృందాలు ప్రతిరోజు నిర్దేశిత ప్రాంతాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 5 వార్డులకుగానూ 24 కమిటీలను ఏర్పాటు చేశారు. 'ప్రజా పాలన' కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని బుధవారం యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ ఫస్ట్ పోలీస్ బెటాలియన్‌లోని మంజీరా కమ్యూనిటీ హాలులో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొంటారని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, ఏఈఆర్ఓ బాల్‌రాజు, తహసీల్దార్ నయీముద్దీన్, ఎఎంఓహెచ్ డాక్టర్ రవి, యూసీడీ పీఓ హిమబిందు, డిప్యూటీ ఈఈలు శ్రీరాములు, రామచంద్రరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్

### శేరిలింగంపల్లి సర్కిల్‌లో 12 కేంద్రాలు

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో'ప్రజా పాలన' కార్యక్రమ నిర్వాహణకు సంబంధించి శేరిలింగంపల్లి స్పెషల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ వాణీశ్రీ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్కిల్ ఉప కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సర్కిల్ పరిధిలో గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి మూడు డివిజన్లలో 12 కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని ఆమె వెల్లడించారు. ఈనెల 31, జనవరి 1వ తేదీల్లో 'ప్రజా పాలన' ఉండదని ప్రజల గమనించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ విజయం కార్యకర్తలకే అంకితం

- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం
- కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, డిసెంబర్ 26: తాజా అసెంబ్లీ ఎన్నికల్లో తాను సాధించిన హ్యాట్రిక్ విజయం క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల కృషేనని, ప్రతి కార్యకర్తా తానే అభ్యర్థిగా భావించి పని చేయటం వల్లే గులాబీ జెండా ఎగిరిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తన విజయాన్ని నియోజకవర్గంలోని కార్యకర్తలకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే ఉత్సాహంతో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేసి మరోమారు నియోజకవర్గ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి పార్ట్, వివేకానందనగర్, హైదర్‌నగర్ , ఆల్విన్ కాలనీ డివిజన్ల కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం ఎమ్మెల్యే గాంధీ తన నివాసంలో నిర్వహించారు. కార్పొరేటర్లు సత్యనారాయణ, రోజాదేవి, శ్రీనివాస్‌రావు, వెంకటేశ్‌గౌడ్ సహా పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దమ్మున్న నాయకుడని అందుకే తెలంగాణను సాధించి చూపారన్నారు. కొత్త ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని, వాటిల్లో ఏమాత్రం వైఫల్యం పొందినా పోరాటంతోనే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కొందరు యత్నిస్తున్నారని, ఆత్మ స్థయిర్యాన్ని కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల నేతలు, పార్టీ శ్రేణులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్

మియాపూర్, డిసెంబర్ 26: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్ బస్తీలో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, పార్టీ నేతలు సాంబశివరావు, శ్రీనివాస్ , గోపాల్, ప్రభాకర్, శశి, సంగమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### జగదీశ్వర్‌గౌడ్‌కు సన్మానం

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియామకమైన జగదీశ్వర్‌గౌడ్‌ను హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ఆ పార్టీ నేత సిందం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మంగళవారం కలుసుకుని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, మహేశ్, నర్సింగరావు, రాము, రషీద్, ఆంజనేయులు, మహేశ్, రాజిరెడ్డి, సుందరం, స్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే మియాపూర్ డివిజన్ పరిధిలోని జేపీనగర్ సాయిబాబా ఆలయంలో మంగళవారం దత్త జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వీరేందర్, సాంబశివరావు, దినేశ్, రవీందర్, రఘుపతి, ప్రసాద్, మహేశ్వర్, నరేందర్, కృష్ణ మాణిక్యం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



పీజేఆర్‌నగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న జగదీశ్వర్ గౌడ్

IN THE HIGH COURT OF THE JUDICATURE
FOR THE STATE OF TELANGANA AT:: HYDERABAD
S.A.NO. 396 OF 2022
Between:
A. Vimalamma
...Petitioner/ Respondent/Defendant
AND
S. Sharada@Lalitha
...Respondent/Appellant/Plaintiff
PUBLIC NOTICE
S. Sharada@Lalitha, S. Sharada@Lalitha. W/o. Narasinga Rao, R/o. H.No. 13-23 (New) 13-27 (Old), Gandhichowk, Wanaparthy, Kindly, Take Notice that the Petitioner A. Vimalamma had preferred S.A.No. 396/2022 aggrieved by the decree and the Judgement dated 10-08-2022 of the Principle District Judgement at Wanaparthy On 25-11-2022, the Hon'ble High Court after extensive hearing had been kind enough to suspend the operation of the order dated 10-08-2022. Thereafter, on subsequent dates, the Hon'ble High Court had been extending the interim order granted earlier on 27-12-2023. and the same is still continuing. Please take notice that the said S.A.No. 396/2022 is going to be listed on 27-12-2023.
//BY ORDER OF THE COURT//
Sd/- Nandita Guha,
M.Bharat Simha Reddy, Advocates
Office at: No. 110, Beside Charms SPA
YMCA Complex, SP Road, Sec'bad-03
vreddy3060@gmail.com
Phone: 6305612442, 9436464102